# వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతి

కూర్పు - యలమంచిలి వెంకటప్పయ్య

గాంధీ సామ్యవాద పుస్తకమాల - 38

1993

# వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతి

కూర్పు

**యలమంచిలి**

గాంధీ సామ్యవాద పుస్తకమాల - 38

1993

ప్రథమ ముద్రణ : 1993

ప్రతులు : 1000

వెల : 2–50

ప్రతులకు :
గాంధీ సామ్యవాద పుస్తకమాల
మధునగర్
విజయవాడ - 10.

టైప్ సెట్టింగ్ :
**అలకనంద**
దుర్గ అగ్రహారం
విజయవాడ - 4.

# ముందుమాట

నేడు మనదేశంలో కుల, మత దురభిమానులు, పచ్చి స్వార్ధపరులైన కొంతమంది ఛాందస పండితులు "మా వేదాలూ, పురాణాలూ పరమ పవిత్రమైనవి. వాటిలో వైజ్ఞానిక, ఆధ్యాత్మిక విషయాలు ఎన్నో క్రోడీకరింపబడినవి. అవి ప్రపంచ మానవులకు ఎంతో ఉపయోగకరమైనవి."అని ఎలుగెత్తి చాటుచూ యిటీవల కాలంలో ప్రజలనుండి, ప్రభుత్వంనుండి విరివిగా విరాళాలను వసూలుచేసి వేద పాఠశాలలూ, వేద విశ్వవిద్యాలయాలు స్థాపించి నడుపుకొను చున్నారు.

అందువలన వేదాలు, పురాణాలు వగైరాలలో గల వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతి యొక్క నిజస్వరూపాన్ని లోకానికి తెల్పటానికోసం యీ చిరుపొత్తము కూర్చబడినది.

కనుక ఇది సమ సమాజవాదులూ, మానవతా వాదులూ, వేదాలు, పురాణాలను క్షుణ్ణంగా పఠించిన చదువరులు వగైరాల మన్ననలను తప్పక పొందగలదని ఆశిస్తున్నాను.

**- యలమంచిలి**

# వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతి

## 1. అధ్యాయము

సంస్కృతి అనే మాట, ఆచారము, నడవడి, నాగరికత, పరిష్కారము,శుచి, సంప్రదాయము, సంస్కారము, సభ్యత మొదలగు అర్థాలలో వాడబడుచున్నది.

నేడు ప్రపంచంలో యూదుల సంస్కృతి (Jews) గ్రీక్ సంస్కృతి, పారశీ సంస్కృతి, ద్రావిడ సంస్కృతి, పాశ్చాత్య సంస్కృతి, ముస్లిమ్ సంస్కృతి, వైదిక సంస్కృతి వగైరాలు వ్యాప్తిలో ఉన్నాయి.

వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతిని “ఆర్ష సంస్కృతి”, “ఆర్య సంస్కృతి” అని కూడ అంటారు. వైదిక ఆర్యుల సంస్కృతి ఆర్యుమల మతగ్రంథాలైన వేదములు, పురాణాలు వగైరాలలో వివరంగా వివరింపబడినది.

వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతిలో మాంసాహారము, మద్యపానము, (కల్లు, సారా త్రాగారు) వ్యభిచారము, (చీకటితప్పు) జూదము, యజ్ఞాలలో పశుహింస, ఒకే కుటుంబంలోని ఆడ మగ జత కట్టుట (సంభోగించుట) మగపిల్లలులేని ఆడపడుచులు తమ భర్తల అనుమతితో పరాయి పురుషు9లతో జతకట్టి మగ పిల్లలను కనుట, మగపిల్లలు లేని పురుషుడు చనిపోయినపుడు అతని భార్య అతని తమ్మునితోగాని, అతని ఏ వారసునితోగాని జతకట్టి మగపిల్లవానిని కనుట నిషేధము (తప్పు) కాదు.

ఇంకను పెండ్లికాని కన్యలు మగ ప్లిలలను కనివుంటే కాని, వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతిలో పెండ్లిండ్లు అయ్యేవి కావు. మగ పిల్లలను కనలేని కన్యలు బ్రతికినంత కాలము అవివాహితలుగానే వుండిపోయేవారు.

వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతిలో ఏదేని గృహస్థు యింటికి అతిథి (పరిచయములేని ప్రయాణీకుడు) వచ్చినపుడు ఆ ఇంటి గృహిణి ఆయనకు భోజనముతో పాటు అతనికి లైంగిక సుఖమును కూడ కలిగించుట పుణ్యమని ఎంచబడేది.

## 2. అధ్యాయము

ఇక మనం వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతి కాలంలో రుషులు, మహర్షులు, మునులు, మహామునులు, రాజులు, మహారాజులు వగైరాల పుట్టు పూర్వోత్తరాలను పరిశీలిద్దాం.

వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతి కాలంలో కొయ్య పాత్రలు, మట్టి పాత్రలు, నేతి పాత్రలు, చిలుకలు, కప్పలు, చేపలు, గుణ్టాలు వగైరాలలో వుంచబడిన మగవాళ్ళ వీర్యము ద్వారా ఆడవాళ్లతో పనిలేకుండానే చాలామంది మునులు, రాజులు పుట్టారు. ఇంతేకాదు వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతి కాలంలో నదులు, పర్వతాలు సంభోగించుకొని పిల్లలను కనేవి.

వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతికాలంలో మానవులకు, దేవతలకు లైంగిక సంపర్కముండేది. కొంతమంది మానవ మగువలు దేవతలతోనూ, కొంతమంది దేవతాకన్యలు మానవులతోను జతకట్టి వెంటనే పిల్లలను కనేవారు. వెంటనే పుట్టిన మగపిల్లలు గడ్డాలు, మీసాలు, పండ్లు వగైరాలను, ఆడపిల్లలు యువావస్థను కలిగి వుండేవారు.

వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతిలో ఒక రుషిగాని, ఒక రాజుగాని అనేకమంది ఆడవాళ్లను లైంగిక సుఖానికై కలిగి వుండేవారు. ఆ కాలంలో మగవాళ్లు కూడ గర్భములు ధరించి ఆడవాళ్ల శోణితము లేకుండానే బిడ్డలను కనేవారు.

## 3. అధ్యాయము

వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతి కాలంలో స్వర్గలోక సుఖానికోసం యజ్ఞాలు చేయబడేవి. యజ్ఞాలలో పశుహింస మెండుగా వుంఏడది. ఆ యజ్ఞాలకు వరుణుడు, సూర్యుడు, ఇంద్రుడు, అశ్వినీ కుమారులు మొదలగు దేవతలు, ఊర్వశి, రంభ, మేనక మొదలగు దేవ వేశ్యలు, మునులు రుషులు వచ్చేవారు.

ఒకసారి ఒక యజ్ఞశాల వద్దకు వరుణుడు, సూర్యుడు, దేవాంగన యగు ఊర్వశి వచ్చారు. ఊర్వశిని చూచినపుడు సూర్యుని, వరుణుని వీర్యము పతనమయ్యెను. ఆ వీర్యమును ఊర్వశి ఒక మట్టి కుండలో భద్రపరచివుంచెను.

కొన్నాళ్లకు ఆ కుండలో నుండి ఇద్దరు మగశిశువులు పుట్టిరి. వారికి వసిష్టుడు, అగస్త్యుడు అనే పేర్లు పెట్టబడెను.

ఒకసారి భరద్వాజ మహర్షి గంగానదిలో స్నానం చేయటానికి నది ఒడ్డుకు వెళ్లగా అక్కడ "ఘృతాచి" అనే అప్సరస కనిపించెను. ఆమెను చూడగానే మహర్షి గారి వీర్యము పతనమయ్యెను. వెంటనే దానికి మహర్షిగారు ఒక కొయ్య పాత్రలో భద్రపరచివుంచెను. కొన్నాళ్లకు ఆ కొయ్య పాత్రలో నుండి ఒక మగ శిశువు పుట్టెను. ఆ శిశువుకు "ద్రోణుడు" అని పేరు పెట్టబడెను. ద్రోణము అంటే "కొయ్యపాత్ర" ద్రోణంలో పుట్టాడుగనుక మగ శిశువుకు "ద్రోణుడు" అని పేరు పెట్టబడెను.

ఒకసారి బ్రహ్మదేవుని నొసలు నుండిపుట్టిన "రుద్రుడు" యజ్ఞము చేయుచుండెను. యజ్ఞమునకు దేవతలు, వారి భార్యలు వారి ఈడు వచ్చిన అమ్మాయిలు కూడా వచ్చారు. బ్రహ్మదేవుడు కూడ వచ్చాడు. యుక్త వయస్సు వచ్చిన దేవతల కుమార్తెలను చూచినపుడు బ్రహ్మదేవునికి వీర్యం పతనమయ్యెను. ఆ వీర్యమును సూర్యుడు తన కిరణాల ద్వారా లాగుకొని అగ్నికుండంలో పడవేసెను. వెంటనే అగ్నికుండంలోనుండి ఒక మగ శిశువు బయటకు వచ్చెను. అతనికి "భృగుడు" అని పేరు పెట్టబడెను.

గౌతమ మహర్షి భార్య అహల్య. అహల్యకు గౌతమ మహర్షికి అంజన అనే అమ్మాయి పుట్టెను. అంపజన చాల నీతిమంతురాలు. అందువలన తల్లియైన అహల్య చెడునడతలను గురించి తండ్రికి చెప్పుచుండేది. అందువలన అహల్య కోపంతో అంజనను "కోతి ముండవు అయిపోవుగాక" అని శపించెను. వెంటనే పాపం అంజన కోతిగా మారిపోయెను. కోతి రూపంలో వున్న అంజనను "కేసరి" అనే ఒక మగకోతి భార్యగా చేసుకొనెను. ఒకసారి కేసరి ఇంటివద్ద లేనపుడు అంజన ఒక అందమైన ఆడ మనిషి రూపమును ధరించిచక్కగా అలంకరించుకొని మాల్యవంత పర్వతము మీద యిటునటు తిరుగుచుండెను. వెంటనే వాయుదేవుడు ఆమెతో జతకట్టెను. వెంటనే అంజనకు ఒక మగ కోతి పుట్టెను.ఆ మగకోతికి "ఆంజనేయుడు" అని పేరు పెట్టబడెను.

కుంతీదేవి శూరసేన యాదవుని కుమార్తె. శ్రీకృష్ణుని తండ్రి వాసుదేవుని

చెల్లెలు. ఒకసారి పెండ్లికాక పూర్వము కుంతీదేవి దూర్వాస మహామునికి సేవచేసింది. ఆమె సేవకు మహాముని సంతోషించి కుంతీదేవికి పిల్లలను కనటానికి ఉపయోగపడే మంత్రాన్ని ఉపదేశించెను.

ఒక రోజున కుంతీదేవి పెండ్లి కాకపూర్వమే మహాముని మంత్రమును పరీక్షింపకోరి సూర్యుని ఆరాధించెను. వెంటనే సూర్యుడు కుంతీదేవికి ఒక మగపిల్లవాని ప్రసాదించెను. కుంతీదేవికి పుట్టిన ఆ మగపిల్లవానికి "కర్ణుడు" అని పేరు పెట్టబడెను. పాండురాజు కుంతీదేవికి, మాద్రిని పెండ్లి చేసుకొనెను. కాని ఆయన శాపగ్రస్తుడైపోవుటవల్ల భార్యలను పరపురుషులతో జతకట్టి మగపిల్లలను కనమని ఆజ్ఞాపించెను. వెంటనే కుంతీదేవి యముని ప్రార్థించి ధర్మరాజును వాయుదేవుని ప్రార్థించి భీముని, ఇంద్రుని ప్రార్థించి అర్జునుని,మాద్రి అశ్వనీ దేవతలను ప్రార్థించి నకుల సహదేవులను కనిరి.

ఒకసారి ఏ స్త్రీ ప్రేరేపణవల్లనో వ్యాస మహాముని వీర్యము పతనమై ఆరణి (అగ్నిమంథన యంత్రము) మీదపడెను. వెంటనే ఒక మగశిశువు పుట్టెను. ఆ శిశువుకు "అరణీసుతుడు" అని పేరు పెట్టబడెను. శుకమహర్షి పుట్టుకను గురించి మరొక పురాణగాథ కలదు. ఒక అప్సరస శాపగ్రస్తురాలై ఒక చిలుక (శుకము) రూపము ధరించి వ్యాసమహాముని వద్దనే వుంటున్నది. వ్యాసమహాముని వీర్యమును ఒకసారి త్రాగెను. వెంటనే ఆ చిలుకకు ఒక మగశిశువు పుట్టెను. అతనికి "శుకుడు" అని పేరు పెట్టబడెను.

సూర్యవంశపురాజైన యవనాశ్వునికి చాలాకాలం వరకు పిల్లలు కలగలేదు. అందువలన ఆయన పిల్లలకై మునులను ప్రార్థించగా పిల్లలు కలగటానికి నీటిని మంత్రించి భార్యకు త్రాగించమని చెప్పి రాజుకు నీటిని యిచ్చిరి. దారిలో రాజుకు దప్పిక అయి ఎక్కడా నీరు దొరకనందున తన వద్ద యున్న మంత్రించిన నీళ్ళను త్రాగెను. 100 ఏండ్లు రాజు గర్భము ధరించెను. తరువాత ఆయన కుడి డొక్కను చీల్చుకొని ఒక మగశిశువు బయటకు వచ్చెను. ఆ శిశువుకు ఇంద్రుడు తన బొటనవ్రేలు కుడిపించి పెద్దవానిని చేసెను. ఆ శిశువుకు "మాంధాత" అని పేరు పెట్టబడెను.

బ్రహ్మదేవుని శరీరమం మీద రోమముల నుండి బొటనవ్రేలంత పరిమాణముగల శరీరములు గల60 వేలమంది రుషులు పుట్టిరి. వారందరూ బ్రహ్మచారులు. వారలకు "బాలఖిల్యులు" అని పేరు పెట్టబడెను.

ఒకసారి ధధీచి మహర్షి సరస్వతీ నదిలో స్నానం చేయుచుండెను. అదే సమయంలో "అలంబుస" అనే అప్సరస కూడా స్నానానికి వచ్చెను. అప్సరసను చూడగానే మహర్షిగారి వీర్యము పతనమయ్యెను. వెంటనే ఆ వీర్యము నుండి ఒక మగశిశువు పుట్టెను.అతనికి సారస్వతుడు అని పేరు పెట్టబడెను.

ఒకసారి మేరుపర్వతము మీద బ్రహ్మదేవుడు తపస్సు చేయసాగెను. ఆయన కండ్లనుండి కన్నీరు కారసాగెను. ఆ నీళ్ళనుండి ఒక కోతి పుట్టెను. దానికి "జాంబవంతుడు" అని పేరు పెట్టబడెను. జాంబవంతుని "ఋక్షరాజు" అనికూడా అంటారు జాంబవంతుడు సుగ్రీవునికి మంత్రిగా వుండెను.

ఒకసారి జాంబవంతుడు ఒక సరస్సు నీళ్ళల్లో తనరూపము చూచి మరొక కోతి తనను కవ్వించుచున్నదని ఎంచి నీటిలోకి దూకెను. వెంటనే అతడు ఒక అందమైన ఆడపడుచుగా మారిపోయెను.

ఒకసారి ఆ సరస్సుకు దగ్గరగా సూర్యుడు, ఇంద్రుడు ఇద్దరు ఎక్కడికో వెళ్ళుతూ సరస్సులోని ఆ ఆడపడుచును చూచిరి. వెంటనే ఆ ఇద్దరి వీర్యములు పతనమయ్యెను. సూర్యుడు తన ఇంద్రియాన్ని ఆ ఆడమనిషి మెడమీదను, ఇంద్రుడు తన వీర్యమును ఆమె తలమీదను జారవిడిచిరి. వెంటనే ఇంద్రుని వీర్యమునుండి సుగ్రీవుడు, సూర్యుడి వీర్యము నుండి వాలి పుట్టిరి.

దేవతల గురువైన బృహస్పతి కుమారుడు కుశధ్వజుడు. వేదవతి కుశధ్వజుని కూతురు. ఆమె చాలా అందంగా వుండెను. ఒకనాడు రావణుడు ఆమెను పెండ్లిచేసుకోవాలని ఆమె జుట్టుపట్టుకొని ఆమెను యాద్వసాగెను. వేదవతి తనజుట్టును కత్తిరించుకొని రావణుని చెరనుండి తప్పించుకొని పారిపోయి అగ్నిగుండంలో దూకి రావణునితో "ఓ నీచుడా! నిన్ను చంపించటానికై నేను అయోనిజగా (మనిషి గర్భం నుండి కాకుండా) పుట్టెదను" అని శపథము చేసి అగ్నిలో కాలిపోయింది.

కొన్నాళ్లకు ఆమె ఒక తామరపువ్వులో తల్లితండ్రులు లేకుండానే రావణుని లంకలో పుట్టెను. రావణుని మంత్రులు యీ సంగతి తెలుసుకొని వెంటనే ఆ పువ్వును ఒక పెట్టెలో పెట్టి సముద్రంలో పారవేయించిరి. కొన్నాళ్ళకు ఆ పువ్వు మన హిందూదేశంలోని బీహార్ ప్రాంతంలోని మిథిలా పట్టణమునకు చేరెను. అచ్చటి రాజైన జనకమహారాజు పిల్లలకై యజ్ఞం చేసి యజ్ఞ విధి ప్రకారం ఒక పొలంలో నాగలిదున్నసాగెను. వెంటనే ఆయనకు నాగటిచాలులో ఒక తామరపువ్వు గల పెట్టె దొరికెను. దానిని తెరచిచూడగా దానిలో ఒక ఆడశిశువు వుండెను. ఆ శిశువును జనకుడు పెంచి పెద్ద దానిని చేసి రామునికి యిచ్చి వైభవముగా పెండ్లి చేసెను. నాగటిచాలును సంస్కృత భాషలో "సీత" అని అంటారు. ఆ ఆడశిశువు నాగటిచాలులో దొరికింది గనుక ఆమెకు "సీత"– అని పేరు పెట్టబడెను.

చంద్రుడు బృహస్పతి భార్య తారను ఎత్తుకొనిపోయి ఆమెతో కాపురం చేయసాగెను. అందువలన చంద్రునికి బృహస్పతికి చాలా కాలంవరకు యుద్ధం జరిగెను. చివరకు బ్రహ్మదేవుడు మధ్యవర్తిగా వుండి తారను బృహస్పతికి యిప్పించెను. తార చంద్రుని వద్ద ఉన్నప్పుడు గర్భవతి అయ్యెను. కొన్నాళ్ళకు ఆమెకు ఒక మగ శిశువు కలిగెను. అతనికి "బుధుడు" అని పేరు పెట్టబడినది.

సూర్యవంశపు రాజైన అంగనునికి సునీత అనే భార్యవుండెను. ఆమెద్వారా అంగసునికి "వేనుడు" అనే కొడుకు పుట్టెను అతడు యజ్ఞములలో హింస, త్రాగుడు మొదలగు వాటిని నిషేధించెను. అందువలన ఋషులు కుత్రపన్ని వేనుని చంపించిరి. కాని వేనునికి సంతానము లేనందున సూర్యవంశము నశించునని మునులు చనిపోయిన వేనుని రెండు రెక్కలు పెట్టుకొని అటు ఇటు ఊపిరి వెంటనే ఆ రెక్కలనుండి ఒక మగశిశువు ఒక ఆడశిశువు పుట్టిరి. మునులు ఆ మగ శిశువుకు "పృథు" అని పేరు పెట్టి, ఆ ఆడ శిశువుతో అతనికి పెండ్లి చేసిరి.

వృషత చంద్రవంశపు రాజు. ఆయన పిల్లలకై తపస్సు చేయసాగెను. ఆయన తపస్సును చెడగొట్టడానికి ఇంద్రుడు వృషత వద్దకుపంపెను. ఆమెను చూడగానే రాజు వీర్యము పతనమయ్యెను. ఆ వీర్యమును రాజు తన పాదమునకు రాచుకొనెను. వెంటనే పాదమునుండి ఒక మగశిశువు పుట్టెను. అతనికి "ద్రుపదుడు" అని పేరు పెట్టబడెను.

ద్రోణాచార్యునికి చాలాకాలం వరకు సంతానము కలుగలేదు. అందువలన ఆయన, ఆయన భార్య కృపీ యిద్దరు పిల్లలకై శివుని ప్రార్థించిరి. వెంటనే శివుడు ప్రత్యక్షమై "నేను మీయింటికి అతిథిగా వచ్చినపుడు కృపి పూర్తిగా దిగంబరియై (దిసమొలతో) నాకు భోజనము వడ్డించిన యెడల మీకు నేను సంతానమును ప్రసాదించెదను అని అనెను. అందులకు ద్రోణాచార్యుడు అతని భార్య కీపీ సమ్మతించిరి. శివుడు అతిథిగా వచ్చినపుడు కృపి దిగంబరియై శివునికి భోజనము వడ్డింప సాగెను. కాని ఆమె పొడుగాటి తలవెంట్రుకలు ఆమె యోనిని (పూకును) కప్పివైచెను. అదిచూచి వెంట్రుకలను యోనిమీదనుండి యోనిమీద నుండి తొలగించమని శివుడు కృపితో అనెను. వెంటనే ఆమె తన వెంట్రుకలను యోనిమీద నుండి తొలగించుకొనెను. ఆమె యోనిని చూచిన వెంటనే శివుని వీర్యము విస్తరిలో పతనమయ్యెను. వెంటనే ద్రోణుడు ఆ వీర్యముగల విస్తర్ని ఒక ఆడ గుఱ్ఱం ముందు పడవేసెను. ఆ గుఱ్ఱము వీర్యముగల ఆ విస్తర్ని తినెను. వెంటనే ఆ ఆడగుఱ్ఱమునకు ఒక మగశిశువు జన్మించెను. ఆ శిశువుకు "అశ్వత్థామ" అని పేరు పెట్టబడెను.

ఒకసారి సృష్టికర్త యైన బ్రహ్మ దేవుడు యజ్ఞం చేయాలనకొనెను. కాని యజ్ఞ చేయించటానికి సమర్థుడైన ఋత్విక్ (చేయించువాడు) దొరకలేదు.

అందువలన బ్రహ్మదేవుడు స్వయంగా వేయి ఏండ్లు గర్భము ధరించి ఒక తుమ్ముతుమ్మెను. తుమ్మగానే బ్రహ్మదేవుని ముక్కులో నుండి ఒక మగశిశువు పుట్టెను. ఆ శిశువుకు "క్షుతప్రజాపతి" అని పేరు పెట్టబడెను. సంస్కృత భాషలో తుమ్మును క్షుతము అని అంటారు. అందువలన ఆ శిశువుకు "క్షుత ప్రజాపతి" అని పేరు పెట్టబడెను.

నృగ మహారాజు కొడుకు వసురాజు. వసురాజు ఒక రోజున అడవికి వేటకై వెళ్ళెను. అడవిలో ఆయనకు తన అందమైన భార్య జ్ఞాపకము వచ్చెను. వెంటనే ఆయన వీర్యము పతనమయ్యెను. ఆ వీర్యమును రాజు ఒక ఆకు దొన్నెలో వుంచి ఒక డేగ మెడలో కట్టి దానిని తీసుకొని వెళ్ళి తన భార్యకు ఇవ్వమని చెప్పి పంపెను. ఆ డేగ ఆకాశంలో ఎగిరి వెళ్ళుచుండగా మరొక డేగ ఆ దొన్నెలో మాంసమున్నదని అనుకొని దొన్నెకు బెజ్జం పెట్నెఉ. వెంటనే బెజ్జం గుండా ఆ

వీర్యము రెండు బిందువులుగా సముద్రములో పడెను. వెంటనే ఆ వీర్యము యొక్క బిందువులను ఒక చేప మ్రింగెను. వెంటనే చేపకు ఒక మగశిశువు, ఒక ఆడ శిశువు పుట్టిరి.

దేవతలు రాక్షసులు అమృతానికై తగాదాలాడుకోసాగిరి. తుదకు విష్ణుమూర్తిని మధ్యవర్తిగా వుంచుకొనిరి. విష్ణువు ఒక అందమైన మోహినీ రూపమును ధరించి అమృతమును పంచసాగెను. విష్ణువు యొక్క అందమైన మోహినీ రూపమును చూచి రాక్షసులు మయిమరచిపోయిరి. మోహినీ రూపంలో వున్న విష్ణువు దేవతలకు అమృతమును రాక్షసులకు మద్యము పంచెను. ఇంతలో విష్ణువు యొక్క మోహినీ రూపమును చూచి శివుడు ఆమెతో జతకట్టెను. వెంటనే మోహినీ రూపంలో వున్న విష్ణువుకు ఒక మగశిశువు కలిగెను. ఆశిశువుకు “అయ్యప్ప” అని పేరు పెట్టబడెను.

సూర్యవంశపు రాజైన సగర చక్రవర్తికి ఇద్దరు భార్యలుండిరి. కేశినీపెద్దభార్య, సుమతి రెండవ భార్య. చాలాకాలం వరకు సగరునకు పిల్లలు పుట్టలేదు. అందుకని ఆయన తన ఇద్దరు భార్యలను వెంటబెట్టుకొని భృగుమహర్షి తపస్సు చేస్తున్న హిమాలయ పర్వతాలమీదకు వెళ్ళి తపస్సు చేయసాగెను.

ఆయన తపస్సునకు భృగుమహర్షి సంతోషించి రాజుగారి పెద్దభార్యకు ఒక కుమారుని, చిన్న భార్యకు 60 వేల మంది పుత్రులు కలుగునట్లు వరమిచ్చెను. వెంటనే పెద్దభార్యకు ఒక కుమారుడు, చిన్నభార్యకు 60వేలమంది పుత్రులు పుట్టిరి. ఆ పిల్లలను దాసీలు నేతి ముంతలలో ఉంచి పెద్ద వారిని చేసిరి.

ఆంజనేయులు సీతాదేవిని వెతకటానిక రావణాసురుని లంకను ఆకాశంలో ఎగిరి వెళ్ళేటప్పుడు ఆంజనేయుని ఒక చెమట బొట్టు సముద్రజలంలో పడెను. ఆ బిందువును ఒక చేప మింగెను. వెంటనే ఆ చేపకు ఒక మగశిశువు జన్మించెను. ఆ శిశువుకు “మత్స్యవల్లభుడు” అని పేరు పెట్టబడెను.

విరజాశ్రీకృష్ణుల యొక్క ఒక ప్రియమైన ప్రేమిక గోకులంలో ఒకసారి శ్రీకృష్ణుడు రాధ కన్పించినందున విరజాతో జత కట్టెను. ఈ వార్తవిని రాధ కోపంతో పరుగెత్తుకొని శ్రీకృష్ణుని కెదురురాగా శ్రీకృష్ణుడు అంతర్ధానమైపోయెను. విరజానదిగా మారి పోయింది.

రాధ శ్రీకృష్ణుని శరీరం యొక్క వామభాగంనుండి పుట్టింది. ఆమె పుట్టినపుడు యుక్తవయస్సు గలదిగా వుండెను. ప్రపంచంలో గల సముద్రము ఏడు భాగములుగా విభజింపబడినది. సముద్రపుపుట్టుకను గురించిన అనేక పిట్టకథలు (కట్టుకథలు) పురాణాలలో వ్రాయబడ్డాయి.

సగర చక్రవర్తి 60 వేలమంది కొడుకులు యజ్ఞ గుఱ్ఱాన్ని వెతుకుచూ భూమిని పాతాళ లోకం వరకు త్రవ్విరి. అందువలన సముద్రము ఏర్పడింది.

శ్రీకృష్ణుని భార్యలలో “విరజా” ఒకతె. కృష్ణుని ద్వారా ఆమె గర్భంనుండి ఏడుగురు పుత్రులు పుట్టారు. వారు ఏడు సముద్రాలుగా మారిపోయారు.

## 4. అధ్యాయము

ఈ రకమైన విడ్డూరపు సంగతులు ఇంకా ఎన్నో వైదిక ఆర్యుల వేదాలు పురాణాలలో వ్రాయబడివున్నాయి. టూకీగా చెప్పాలంటే వైదిక ఆర్యుల ప్రాచీన సంస్కృతికాలంలో ఋషులు, మునులు, రాజులు స్త్రీతో జత కట్టటానికి పూర్వమే వారి వీర్యము పతనమైపోయేటంత చపలత్వము గలవారుగా వుండేవారు.

ఇట్టి విడ్డూరపు సంస్కృతికి కేంద్రాలైన వేదాలు, పురాణాలు మహోఘనమైనవనియు వైజ్ఞానిక ఆధ్యాత్మిక గూఢమైన సంగతులన్నీ వేదాలలో గలవని బూటకపు మాటలను చెప్పి పరాన్నభుక్కులైన కొందరు వేదపండితులు వేదపాఠశాలలు, వేద విశ్వవిద్యాలయాలు వగైరాల పేర్లతో కొన్ని కోట్ల రూపాయలను ఏటా స్వాహా చేస్తున్నారు. వారి యీ బూటకపు చర్యలను అరికట్టటానికి బదులు నేటి మన ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయం చేయుచుండుట మిక్కిలి విచారకరమైన సంగతి.